www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 250 | ఆదివారం | 09- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చొరవ తో పంటలకు సాగునీరు అందజేత



3

## ఢిల్లీ సచివాలయానికి తాళం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : దాదాపు 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం కమల దళం చేతికి చిక్కింది. వరుసగా రెండు సార్లు అధికారం అనుభవించిన ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం దిశగా సాగుతోంది. ఆప్ అధినేత 2

## కువైట్‌లో మరో తెలుగు మహిళ ఆవేదన



తొలిఅడుగు, కాకినాడ: ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని చేసే చోట ఇబ్బందులు పడుతున్న మహిళ తనను కాపాడాలని వేడుకుంటున్న ఓ సెల్ఫీ వీడియో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు 2

- ఢిల్లీ అభివృద్ధికి నాది హామీ
- ఢిల్లీని కొత్త శిఖరాలకు తీసుకువెళ్తాం
- ఆప్ నుంచి ఢిల్లీకి విముక్తి లభించింది
- ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ రాజకీయాల నుంచి ప్రజలు తరిమికొట్టారు



# 27 ఏళ్ల తర్వాత ఇది చరిత్రాత్మక విజయం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన ఘన విజయం అభివృద్ధి, దార్శనికత, విశ్వాసానికి (వికాస్, విజన్, విశ్వాస్) దక్కిన విజయమని ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ అని ప్రధాని హామీ ఇచ్చారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 'ఇది సాధారణ విజయం కాదు. చరిత్రాత్మక విజయం. ఆప్ నుంచి ఢిల్లీకి విముక్తి లభించింది. దశాబ్దం పాటు తమను అహంకారంతో పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ రాజకీయాల నుంచి ప్రజలు తరిమి కొట్టారు. వారు పాలనను మాత్రమే కోరుకుంటున్నారు, నాటకాలు ఆడటాన్ని కాదు' అని ఆప్‌పై మోదీ మండిపడ్డారు. ఢిల్లీ ప్రజలు తమపై చూపించిన ప్రేమకు అనేక రెట్లు అభివృద్ధి రూపంలో తిరిగి అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. ఢిల్లీని కొత్త శిఖరాలకు తీసుకువెళ్తామని పునరుద్ఘాటించారు. అన్నీ ఆలోచించే 2

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ తెలంగాణ వరకు వచ్చింది



తొలిఅడుగు, న్యూఢిల్లీ : బీజేపీ ఘన విజయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. లిక్కర్ స్కామ్‌కు పాల్పడిన వారిని ప్రజలు ఓడించారన్నారు. తెలంగాణ ప్రజల తరపున ఢిల్లీ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ అక్కడికే పరిమితం కాలేదన్నారు. ఈ స్కామ్ తెలంగాణ వరకు వచ్చిందంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు ప్రజలు ఉన్న నియోజకవర్గాలన్నింటిలో బీజేపీ ఘన విజయం 2

## స్పోర్ట్స్ కోటాలో రైల్వే ఉద్యోగాలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : నార్త్ సెంట్రల్ రైల్వే పరిధిలో స్పోర్ట్స్ కోటాలో ఖాళీగా ఉన్న గ్రూప్ డి పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ 2

## స్థానిక ఎన్నికలపై స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

తొలిఅడుగు,, హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ , స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచా యతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల 2



## ఆర్జీవీని వదలని పోలీసులు

తొలిఅడుగు,డెస్క్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ల మార్ఫింగ్ ఫొటోల కేసుకు సంబంధించి రామ్ గోపాల్ వర్మ శుక్రవారం (ఫిబ్రవరి 07) విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్టేషన్ ఉదయం నుంచి రాత్రి 2



## కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం



తొలిఅడుగు, హైదరాబాద్ : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు 2

## ఢిల్లీ రిజల్ట్‌పై ట్వీట్ వార్




తొలిఅడుగు, హైదరాబాద్ : ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో హీట్ పుట్టించాయి. బీఆర్ఎస్-కాంగ్రెస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన కేటీఆర్ రాహుల్ గాంధీపై సెటైర్లు వేశారు. బీజేపీని గెలిపించినందుకు రాహుల్‌కి కంగ్రాట్స్ అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ప్రాంతీయ పార్టీలను దెబ్బకొడుతూ.. కాంగ్రెస్ బీజేపీకి మేలు చేస్తోందన్నారు కేటీఆర్. ఢిల్లీలో కాంగ్రెస్ ఆప్‌ను దెబ్బకొట్టడం వల్లే బీజేపీ గెలిచిందన్నారు కేటీఆర్. ఢిల్లీలో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ పరాజయంలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి పాత్ర అమోఘం అంటూ హరీష్‌రావు ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసి ఇతర రాష్ట్రాల్లో రేవంత్ ఎన్నికలప్రచారం

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి



2

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలి
- 10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు
- రైతును రాజు చేయాలన్న లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది
- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ తెలంగాణ వరకు వచ్చింది

మొదటిపేజీ తరువాయి

సాధించిందని.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడుతుందని.. ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని కిషన్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో బీజేపీ విజయంపై ప్రధాని మోదీ, జేపీ నడ్డాకు కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో పార్లమెంటు ఎన్నికల్లో గెలుస్తున్నాం.. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచామని కిషన్‌రెడ్డి వివరించారు. రాజకుమారుడిగా శీష్ మహల్‌లో ఉన్న కేజ్రీవాల్‌ను.. ప్రజలు ఇంటికి సాగనంపారన్నారు. తెలంగాణ ప్రజల తరపున ఢిల్లీ ప్రజలకు అభినందనలు.. అంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఢిల్లీ సచివాలయానికి తాళం

మొదటిపేజీ తరువాయి

అయిన అరవింద్ కేజ్రివాల్ కూడా తన నిజయోజకవర్గంలో ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సచివాలయ ఉద్యోగులకు లెఫ్టినెంట్ గవర్నర్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో ఢిల్లీ సెక్రటేరియట్‌ను సీజ్ చేశారు. సచివాలయం నుంచి ఏ ఒక్క ఫైల్, రికార్డు, హార్డ్ డ్రైవ్ బయటకు వెళ్లకూడదని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. పదేళ్లుగా ఢిల్లీలో అధికారం చెలాయించిన ఆప్‌పై బీజేపీ కొన్నేళ్లుగా అవినీతి ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశపెడతామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలను జారీ చేశారు. గత ప్రభుత్వానికి సంబంధించి ఒక్క ఫైల్ కూడా బయటకు వెళ్లకూడదని పేర్కొన్నారు. గతంలో పలు రాష్ట్రాల్లో అధికారం చేతులు మారినపుడు ఫైళ్లు చోరీకి గురవుతూ ఉంటాయి. ఢిల్లీలో అలా జరగకూడదని బీజేపీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నోటీస్ జారీ చేశారు. ఎటువంటి ఫైల్స్, డాకుమెంట్స్, కంప్యూటర్ హార్డ్ వేర్ లాంటివి ఢిల్లీ సెక్రటేరియట్ కాంప్లెక్స్ నుంచి బయటికి తీసుకెళ్లడానికి అనుమతి లేదు. ఒకవేళ అత్యవసరమైతే జెనెరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరి. ఈ విషయంలో సెక్రటేరియట్‌కు చెందిన అన్ని విభాగాల అధిపతులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అంటూ ఢిల్లీ గవర్నర్ కార్యాలయం నుంచి నోటీసు జారీ అయింది.

## ఆర్జీవీని వదలని పోలీసులు

మొదటిపేజీ తరువాయి

వరకు ఆయనను పోలీసులు విచారించారు. ఇందులో భాగంగా మొత్తం 50 ప్రశ్నలు ఆర్జీవీకి సంధించినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో కొన్ని ప్రశ్నలకు తనకు గుర్తు లేదని, తెలియదని ఆర్జీవీ రిప్లై ఇచ్చినట్లు సమాచారం. పోలీసులు ఆలోచించుకునేందుకు మరింత సమయం ఇచ్చినా డైరెక్టర్ సరైన సమాధానం చెప్పలేకపోయారని తెలుస్తోంది. దీంతో పోలీసులు రామ్ గోపాల్ వర్మ స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు. మరోసారి విచారణకు రావాలని సూచించారు. ఇక విచారణ ముగియడంతో రామ్ గోపాల్ వర్మ పోలీసు స్టేషన్ నుంచి బయటకు వెళ్లారు. అయితే ఇంతలోనే ఆర్జీవీకి మరో షాక్ ఇచ్చారు గుంటూరు పోలీసులు. 2019లో కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమాను రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించారు. ఈ సినిమాలోని సన్నివేశాలు తమ మనో భావాలు దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నవంబర్ 29న సీఐడీ కార్యాలయంలో రామ్ గోపాల్ వర్మపై ఫిర్యాదు చేశాడు. దీంతో గుంటూరు సీఐ తిరుమలరావు మరోసారి డైరెక్టర్ కు నోటీసులు జారీ చేశారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో వర్మకి నోటీసులు అందించారు. ఈనెల 10న గుంటూరు సీఐడీ కార్యాలయంలో విచారణ కి హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## ఢిల్లీ రిజల్ట్‌పై ట్వీట్ వార్




మొదటిపేజీ తరువాయి

చేసుకోవాలన్నారు. లేదంటే ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు వస్తాయన్నారు హరీశ్. కేటీఆర్ ట్వీట్‌కు కౌంటర్ ఇచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఢిల్లీలో కాంగ్రెస్ ఓటమి కన్నా బీజేపీ గెలుపు కేటీఆర్‌కి ఆనందం కలిగిస్తున్నట్టు ఉందన్నారాయన. కేసుల మాఫీ కోసమే కేటీఆర్ బీజేపీకి మద్దతు గా నిలుస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ అండతో దోచుకుని ఇప్పుడు అధికారం పోయాక కేసుల నుంచి విముక్తి కోసం బీజేపీ భజన చేస్తున్నారన్నారు. దేశాన్ని ఏలుతామంటూ పార్టీ పేరు మార్చుకున్న పార్టీ ఢిల్లీ ఎన్నికల సమయంలో ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు పొన్నం.

# స్పోర్ట్స్ కోటాలో రైల్వే ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి

సెల్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 38 స్పోర్ట్స్ కోటా గ్రూప్ డి ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. సంబంధిత క్రీడాంశాల్లో అర్హత కలిగిన అభ్యర్థులు మార్చి 3, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా పదో తరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. స్పోర్ట్స్‌లో అనుభవం ఉన్నవారు మాత్రమే ఈ పోస్టులకు అర్హులు. అభ్యర్థుల వయోపరిమితి 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. నిబంధనల ప్రకారం ఎస్సీ/ ఎస్సీ/ ఓబీసీ/ పీహెచ్ అభ్యర్థులకు వయో సడలింపు ఉంటుంది.

ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మార్చి 9, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులు ఫిబ్రవరి 9, 2025వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. దరఖాస్తు రుసుము కింద జనరల్/ఈడబ్ల్యూఎస్,/ఓబీసీ కేటగిరీ అభ్యర్థులు రూ. 500, ఎస్సీ, ఎస్టీ, ఈఎస్ఎం, ఈబీసీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులు రూ. 250 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవల్సి ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ కింది అధికారిక వెబ్‌సైట్‌లో లింక్‌లో చెక్ చేసుకోవచ్చు.




## కువైట్‌లో మరో తెలుగు మహిళ ఆవేదన

మొదటిపేజీ తరువాయి

మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలిని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ. 2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## స్థానిక ఎన్నికలపై స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

మొదటిపేజీ తరువాయి

శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

## కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం

మొదటిపేజీ తరువాయి

మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ. 208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## ఇది చరిత్రాత్మక విజయం

మొదటిపేజీ తరువాయి

ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారుకు పట్టం కట్టారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మోదీ ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పైనా ప్రధాని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఢిల్లీలో జరిగిన ఆరు ఎన్నికల్లో (లోక్‌సభ, అసెంబ్లీ) దేశంలోనే అతి పురాతనమైన పార్టీ ఖాతా తెరవలేకపోయింది. సున్నా సీట్లతో డబుల్ హ్యాట్రిక్ సాధించింది. ఈ ఓటమికి గుర్తుగా వారు తమకు తామే బంగారు పతకం ఇచ్చుకుంటున్నారు. ' అని మోదీ ఎద్దేవా చేశారు. 'దయనీయ స్థితిలో ఉన్న బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్పు వచ్చింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు తన ట్రాక్ రికార్డును నిరూపించుకున్నారు. ఎన్డీయే అంటే అభివృద్ధి. సుపరిపాలనకు గ్యారంటీ. పేదలకే కాకుండా మధ్యతరగతి వారికీ ప్రయోజనం చేకూరుస్తుంది' అని ప్రధాని పేర్కొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చొరవ తో పంటలకు సాగునీరు అందజేత

- రైతన్నలు సంబరాలు
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం



తొలి అడుగు, చిన్న కోడూరు, ఫిబ్రవరి 08 : మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని మాజీ ముఖ్యమంత్రి తన్నీరు హరీష్ రావు చొరవతో యాసంగి పంట పొలాలకు సాగునీరు అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ ... సాగు నీరు విడుదల చేసిన సందర్భంగా గ్రామాలలో పంట పొలాలకు గోదావరి నీళ్లు ఎంతో అవసరం అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం సతీష్ కుమార్, శ్రీనివాస్, గణేష్, సంపత్, మహారాష్ట్ర శ్రీనివాస్, కిషన్ ,సతీష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాల గణపురం మండక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ గా అధ్యక్షునిగా అశోక్



తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 08 : లింగాల గణపురం మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చిటుకుల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కొత్తకొండ ప్రణయ్ చరణ్ , కోశాధికారిగా బాల నరసయ్య, గౌరవ అధ్యక్షులుగా మంగ చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీని జిల్లా కెమిస్ట్రీ %ంం% డ్రాగెస్ట్ అధ్యక్షులు మెరుగు దేవరాజు, కార్యదర్శి యాంసని కృష్ణ , కోశాధికారి దోర్నాల వెంకన్న నియామక పత్రాలు అందజేశారు.

# కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయం

- ఎస్సి వర్గీకరణతో 30 ఏండ్ల కళ సాకారం
- సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులకు, మంద కృష్ణ మాదిగ కు పాలాభిషేకం
- మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



తొలి అడుగు, చిన్న కోడూరు, ఫిబ్రవరి 08 : నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి 4కోట్ల తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కళ సాకారం తెలంగాణ ఏర్పాటు చేసింది తల్లి సోనియమ్మ అయితే నేడు 30 ఏండ్ల మాదిగల పోరాటం ఏ,బి,సి,డి ఎస్సీ వర్గీకరణ కళను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పిఎస్ నాయకుల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అంతేకాకుండా వారు మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సామాజిక న్యాయం జరుగుతుందని అందుకు కృతజ్ఞతగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, మాదిగ సోదరులను కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాజ్ వీర్, మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాలభూపతిరెడ్డి, నాయకులు పుచ్చాకాయల వెంకటరెడ్డి,ఇబ్రహీం, మాట్లా రాజు,గొట్టపర్తి చందు,నక్క రాజు,కోలన్ గణేష్, గుడిమల్ల మల్లేశం,పట్నం కనకయ్య,ఇరుమల్ల ఎల్లయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి.



తొలి అడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 8 : భీష్మ ఏకాదశి సందర్భంగా చిన్నకోడూర్ గంగపుత్ర సంఘం భవనంలో గంగపుత్ర సంఘం కుల పెద్దలు భీష్మ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మణ్ మాట్లాడుతూ ... గంగపుత్ర జాతి కోసం భీష్మ మహర్షి ఎన్నో త్యాగాలు చేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన చేసిన త్యాగాల గుర్తు గా ఈ విధంగా మనం పూలమాల వేసి ఆయనను కొనియాడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంపరి కనకయ్య , కనుగుల లక్ష్మయ్య, రమేష్, నర్సింలు గుడిసె బిక్షపతి, లక్ష్మన్ , దానయ్య , లింగం, మహిళ అధ్యక్షురాలు వినోద, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి సందర్భంగా ఆయన త్యాగాలను స్మరించుకున్న సిద్దిపేట జిల్లా ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్



తొలి అడుగు, సిద్దిపేట, ఫిబ్రవరి 08 : భీష్మ ఏకాదశి సందర్భంగా ఫిషర్మెంట్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ భీష్మ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫిషర్మెంట్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ మాట్లాడుతూ గంగపుత్ర జాతి కోసం భీష్మ మహర్షి ఎన్నో త్యాగాలు చేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన చేసిన త్యాగాల గుర్తు గా ఈ విధంగా మనం పూలమాలేసి ఆయనను కొనియాడుతున్నామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

- మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలు చేరిన కళ్లెం రాములు



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, ఫిబ్రవరి : 08 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జాలు కాలువ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కళ్లెం రాములు భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన కళ్లెం రాములుని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, జాలుకాలువ మాజీ సర్పంచ్ మద్దెల సందీప్, గ్రామ శాఖ అధ్యక్షులు ముగ్గ మచ్చగిరి, కళ్లెం వెంకటేశం, కాశీం, భాస్కర్ రెడ్డి, ముగ్గ వెంకటేష్, మత్స్యగిరి, వెంకటేష్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపును సమైక్యంగా పనిచేద్దాం

**- ఎమ్మెల్యే రోషన్ కుమార్**



తొలిఅడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 8 : చింతలపూడి లింగపాలెం మండలాల బిజెపి క్యాడర్ తో ఎమ్మెల్యే రోషన్ కుమార్ చింతలపూడి క్యాంప కార్యాలయంలో సమన్వయ సమ్మేవేషాలు నిర్వహించారు.

ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపునకు క్యాడర్లకు అతీతంగా కష్టించి పనిచేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ గారు ఓటమి నాయకులతో సమన్వయంగా వ్యవహరించుకు తమకు ఎంతో సంతృప్తి కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేయడం అభినందనీయమని బిజెపి క్యాడర్ హర్షం వెలుగు వచ్చింది. తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు చెప్పండి బిజెపి కార్యకర్తలు కూడా తగిన ప్రాంతీయత కల్పించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అందుకు సానుకూలంగా స్పందించా రని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలలో కూడా తమకు సముసిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యే నీ నాయకులు కోరారు. నియోజకవర్గ అభివృద్ధి పలు గ్రామాల్లో పలు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో సంతృప్తిని ఇచ్చిందని నేతలు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఆర్టీసీ బస్సు డిపోఏర్పాటు మరియు చింతలపూడి ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధిని చేయాలని పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల కి వెళ్లే రహదారిని మరింత అభివృద్ధి చేయాలన కోరారు. అందుకు శాసనసభ్యులు కూడా సానుకూలంగా స్పందించారని. రాష్ట్రస్థాయి అధికారులు తరచూ కలుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ కృషిని అభినందించారు. నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు ఆర్థిక చేయూతనిచ్చే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు.

# వారధి ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల చేయూతతో ఇరువురి బాలికలకు విద్యా ప్రోత్సహ కాలు పంపిణీ



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 8 : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణం నాలుగో వార్డ్ ఇందిరా నగర్ కాలనీలో వలవల తాతాజీ మేరీ సుశీల దంపతులసే ప్రతిష్టింపబడ్డ. శ్రీ అభయాంజనేయ స్వామి వారి అస్తమ వార్షికోత్సవం ఫిబ్రవరి 9వ తేదీన ఆదివారం అనగా రేపు జరగనున్న నేపథ్యంలో ఆధ్యాత్మిక ధార్మిక సాంస్కృతిక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సాగిస్తున్న ప్రస్థానంలో భాగంగా, శనివారం ఉదయం ఇందిరానగర్ కాలనీ ని శ్రీ అభ ఆంజనేయ స్వామి వారి దివ్య సన్నిధిలో వారధి ట్రస్టు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో చెట్ల మౌనిక, కోమలి అనే విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలుగా చెరో 5000 వెరసి 10000 దాతలు వాసవి సాయి నగేష్ మరియు విజయవాడకు చెందిన యామిని శ్రీనివాసరెడ్డి, దాతృత్వంతో ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ప్రముఖ న్యాయవాది మేక ఈశ్వరయ్య, జంగారెడ్డిగూడెం డిజిటల్ నెట్వర్క్ ఎండి పాలపర్తి శ్రీనివాస్ సమక్షంలో వలవల తాతాజీ నేతృత్వంలో వారధి ట్రస్ట్ సభ్యులు అందజేశారు. వారధి ట్రస్ట్ నెలకొల్పి సమాజానికి వివిధ అంశాలలో దాతల సహాయ సహకారాలతో వలవల తాతాజీ సాగిస్తున్న సేవా ప్రస్థానం అభినందనీయమని మేక ఈశ్వరయ్య అన్నారు.

వలవల తాతాజీ చేస్తున్న కృషిలో నిస్వార్ధత దాతలను సాగిస్తున్న సేవా ఆదర్శం అని అనపర్తి శ్రీనివాస్ అన్నారు. వాసవి సాయి నగేష్ జన్మదిన సందర్భంగా శ్రీ అభ ఆంజనేయ స్వామి వారి శేష వస్త్రంతో ముందుకు సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. వాసవి సాయి గణేష్ భగవద్గీత పుస్తకాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. వాసవి సాయి నగేష్ మాట్లాడుతూ విద్యకు ఆర్థిక సమస్య అడ్డువస్తే ఉన్నత లక్ష్యాలు చేరుకోవడం కష్టమవుతుందని వారధి ట్రస్ట్ సంకల్పించిన బాలిక భౌతిక ఆర్థిక భద్రత కార్యక్రమం స్ఫూర్తిని గుర్తించి తన వంతు ఒక బాలికకు ఈరోజు సహకారం తమ జన్మదినం రోజు అందించాలని నిర్ణయించానని అవకాశం కల్పించిన వారిది టెస్టింగ్ మరియు తాతాజీ కి ధన్యవాదాలు తెలిపారు. కాక వరవర తాతాజీ మాట్లాడుతూ ఫిబ్రవరి 9న జరగబోయే అబ్బా ఆంజనేయ స్వామి వారి అస్తమ వార్షికోత్సవములు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆహ్వానిస్తూ నేడు పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు ను, వారి నివాసంలో కలిసి ఆహ్వానం అందించమని మెగా మెడికల్ క్యాంపు మరియు నేత్ర వైద్య శిబిరాన్ని వేయించుకోవాలని చెర్రీ బాలరాజు కనిపించారని, చింతలపూడి మరియు పోలవరం శాసనసభ్యులు రేపు జరగబోతున్న కార్యక్రమం లో పాల్గొననున్నారని తెలియజేస్తూ, నేడు దాతలుగా నిలిచిన వాసవి సాయి నగేష్ మరియు శ్రీనివాస్ రెడ్డిలకు వారధి ట్రస్ట్ నుండి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త కేఎల్ ధన కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు కూడా రాంగోపాల్,. కలపాల శ్రీనివాసరావు దేవార్ సింగ్ వలవల మేరి, పాల్గొన్నారు.

# బీసీలను అణిచివేసేలా రేవంత్ సర్కార్ కుట్ర

- రిజర్వేషన్లు అందకుండా జనాభాను తగ్గించారు
- అన్ని వర్గాల్లో విభజన తెచ్చేలా కుటిల ప్రయత్నాలు
- రేవంత్ సర్కార్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి బీసీలు సిద్ధం కావాలి
- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం



తొలిఅడుగు, శేరిలింగంపల్లి : బీసీలను అణిచేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు పన్నిందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. బీసీలను తగ్గించి చూపిస్తూ రిజర్వేషన్లు అందకుండా చేసేలా రేవంత్ ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని కుట్ర పూరితంగా బీసీలను తగ్గించి ఓసీలను పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని జనం మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కుల గణన అంతా తప్పుల తడకే అని కొట్టిపారేశారు. సగం మంది ఇండ్లకు అసలు కుల గణన చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. అసెంబ్లీ సమావేశం పెట్టి చట్టం చేయకుండా నాన్చారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీలకు రిజర్వేషన్లు అందకుండా, తగ్గించేలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుండటం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రేవంత్ సర్కార్ పై బీసీలంతా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసి చూపించారని, రేవంత్ సర్కార్ మాత్రం అన్ని వర్గాలకు మొండి చూయి చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో భారాస భారీ మెజార్టీతో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# కుంభం జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు**




తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, ఫిబ్రవరి : 08 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శనివారం రోజు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది. యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని నగేష్ గౌడ్, గుండాల సాయి గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రేడ్స్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, బుగ్గ ఉదయ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, వలిగొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూసుకూరి లింగస్వామి, ఓర్సు మనోజ్ కుమార్, లోడే శ్రీకాంత్, బంగారి మైపాల్, శ్యామల సాయికుమార్, చిన్నపాక నరేందర్, పబ్బు శివ, ఆదిమూలం సోమేశ్, బత్తిని వెంకటేశం, మైసోళ్ళ వెంకటేశం, జనగాం దశరథ, బత్తిని అరుణ్ కుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఎయిర్‌టెల్‌కు ‘టారిఫ్’ల ఫలాలు




తొలి అడుగు : ప్రయివేటు టెల్కోలు గతేడాది జులైలో భారీగా పెంచిన టారిఫ్ ఛార్జీలు వాటి ఖజానాను కళకళలాడేలా చేస్తున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ 21 శాతం వరకు పెంచిన టారీఫ్‌లతో కంపెనీ లాభాలు బహుళ రెట్లు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో సంస్థ నికర లాభాలు ఐదు రెట్లు పెరిగి రూ.16,134.6 కోట్లకు ఎగిశాయి. 2023-24 ఇదే క్యూ3లో రూ.2,876.4 కోట్ల లాభాలు నమోదు చేసింది. దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు టెల్కోగా ఉన్న ఎయిర్‌టెల్ క్రితం క్యూ3లో 19 శాతం వృద్ధితో రూ.45,129.3 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.37,899 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. టారిఫ్‌ల పెంపునతో సగటు వినియోగదారుడి నుంచి రాబడి (ఎఆర్‌పీయూ) 17.78 శాతం వృద్ధితో రూ.245కి పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.208 ఎఆర్‌పీయూ నమోదయ్యింది. గురువారం బీఎస్ఈలో భారతీ ఎయిర్‌టెల్ షేర్ 2.47 శాతం తగ్గి రూ.1,619.55 వద్ద ముగిసింది.

# సంపాదకీయం

బడ్జెట్‌తో గిరిజనులకు ఒరిగేదేమిటి?

బడ్జెట్‌కి ముందు వెలువరించే ఆర్థిక సర్వే ప్రకారంగా వివిధ తరగతులకు లబ్ధి జరిగేలా బడ్జెట్ రూపొందించవలసిన అవసరం ఉంది. ఆదివాసీ విద్య, వైద్యం విషయమై నిర్లక్ష్యం జరిగిందని ఆర్థిక సర్వే తెలిపింది. దీనికి అనుగుణంగా కాకుండా వివిధ వర్గాలకు అన్యాయం చేసేలా ముఖ్యంగా ఆదివాసులపై మరింత దోపిడీ పెంచేవిధంగా, ఆదివాసీ ప్రాంత వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల అభివద్ధికి నిధులు కోత పెట్టారు. రూ.50,65,345 కోట్ల బడ్జెట్‌లో జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజనులకు ఏమాత్రం కేటాయింపులు జరిగాయో చూద్దాం. దేశ గిరిజన జనాభా సుమారు 8.8 కోట్లు. జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు 8.6 శాతం అంటే రూ. 5,88,993 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం ఈ ఏడాది రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు ఈ ఏడాది కేవలం రూ.14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతులకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.440 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.313 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.2432 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏ మాత్రం సరిపోదు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్‌గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గం. దీనికి గతేడాది రూ. 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రలో గిరిజన యూనివర్సిటీలు మంజూరు చేసి పదేళ్లు దాటినా అతీగతీ లేదు. ఈ బడ్జెట్‌లో ఆంధ్ర, తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను కేంద్రం మోసం చేసింది. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్‌ప్లాన్‌ను సైతం రద్దు చేసింది. ఆదివాసీలకు ఉపాధి వంటి రంగాల్లో కీలకమైన స్కిల్ డెవలప్‌మెంట్‌కు నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరం. ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు పొందేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. చేసిన కొద్దిపాటి కేటాయింపు సైతం డేటా సెంటర్లకు లాభాలు కల్గించేలా ఉంది. ఈ రంగానికి బడ్జెట్‌లో రూ.317 కోట్ల నిధులు కేటాయించారు. గత ఏడాది రూ.470 కోట్లు కేటాయించారు. అంటే పోయిన సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో కోత విధించారన్నమాట. గిరిజనుల్లో పారిశ్రామిక వ్యాపార అవకాశాలు పొందే విధంగా కేటాయింపులు లేవు. గతేడాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు చూసినప్పుడు గతేడాది రూ.10,881 కోట్లు ఈ ఏడాది రూ.2116 కోట్లు నిధులు మాత్రమే కేటాయించారు. ఆ నిధుల కేటాయింపు కూడా కార్పొరేట్ సంస్థల ఖాతాలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో పోతుంది. గిరిజన శాఖల నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తున్నది. ఉదాహరణకు గత ఏడాది రూ.16,300 కోట్లు నిధులను హైవే రోడ్లకు కేటాయించారు. ఇదిలా వుండగా ఆదివాసుల గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు లేని కారణంగా రోజూ డోలీ మోతలే కనిపిస్తాయి. పైగా కేటాయించిన నిధులను కూడా ఖర్చు చెయ్యడం లేదు. బడ్జెట్ కేటాయింపులలో ఆదివాసీలకు ఉపాధి భరోసా ఇవ్వలేదు. బడ్జెట్ కేటాయింపులో కేవలం రూ.2 వేల కోట్ల నిధులు చూపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకాలు లేవు. బ్యాక్‌లాగ్ పోస్టుల ఉసే లేదు. వలసల నివారణకు చర్యలు లేవు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలపై ఎటువంటి నిధులూ కేటాయించలేదు. 2021-22 కేంద్ర బడ్జెట్‌లో రూ.155 కోట్ల నిధులు కేటాయించిన తర్వాత ఇప్పటి వరకూ రూపాయి కేటాయించలేదు. గత ఏడాది ఆర్టికల్ 275(1) ప్రకారం రూ.1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు లేవు. ఈ నిధులు ఎక్కువగా ఆదివాసీ ప్రాంతంలో సంక్షేమం కోసం ఖర్చు చేస్తుంది. ఐటిడిఎలో ఈ నిధులతోనే గతంలో సంక్షేమ పథకాలకు కొంత సహాయం అందేది. ఇప్పుడు నిధులు లేక ఐటిడిఏలు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి. ప్రధాన మంత్రి జన్మభూమి యోజన (పి.ఎమ్ జన్మన్) లక్ష్యం ప్రాథమిక సదుపాయాల కల్పన, ఆరోగ్యం, విద్య, ఆవాసాల నిర్మాణం, పోషకాహారం అందించడం. దేశంలో 75 రకాల ఆదిమజాతి పివిటిజి వెనుకబడిన ఆదివాసీ గిరిజన తెగల వారు జీవిస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు వారి జీవన ప్రమాణాలు పెంచేవిధంగా లేవు. ఆదివాసులకు ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పౌష్టికాహారం కల్పించేందుకు పివిటిజి పథకాన్ని 2023 అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ బల్లుగూడలో ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రతిష్టాత్మకంగా ఈ పథకానికి ఐదేళ్లపాటు ఖర్చు చెయ్యడానికి రూ.24 వేల కోట్లు కేటాయిస్తునట్లు ప్రచారం చేశారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కేటాయించారు. జన్మన్ యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఈ నిధులు చాలడంలేదు. ఇళ్ల నిర్మాణానికి కనీసం రూ.5 లక్షలు నిధులు కేటాయించాలి. అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరల కోసం 2021, 2022లో రూ.155 కోట్ల నిధులు విడుదల చేశారు. ఆ తర్వాత నిధులు కేటాయింపు లేవు. దేశంలో కోట్లాది మంది ఆదివాసీ ప్రజలు ఆధారపడి జీవిస్తున్న అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరల ఊసే లేదు. షెడ్యూల్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి భారీ ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు సుమారు రూ.20 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాస్తవానికి సహజ వనరులను, అడవిని, భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకే ఈ ఎత్తుగడ. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభాపతి 1/70 చట్టాన్ని సవరించాలని ప్రకటించారు. ఆదివాసీలకు అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్‌పై నిరసన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రభుత్వంపై ఒత్తిడి చేసి బడ్జెట్ కేటాయింపులు పెంచుకోవాలి.

# 27 సంవత్సరాల బిజెపి నిరీక్షణ ఢిల్లీ గడ్డపై బిజెపి సర్కార్

**- ఢిల్లీ గడ్డపై భాజాపా ప్రభుత్వం ఏర్పాటుతో వలిగొండ బిజెపి శ్రేణుల స్వీట్ల పంపిణీ**



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ ఫిబ్రవరి : 08 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శనివారం రోజు దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భాజపా అధికారం చేపట్టడానికి స్పష్టమైన మెజారిటీతో గెలుపొందడం జరిగినది ఢిల్లీ గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడానికి వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఆనందోత్సవాలు జరుపుకొని బాణ సంచ కాల్చి స్వీట్లు పంపిణీ మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ 27 ఏళ్ల నిరీక్షణ తర్వాత భారతీయ జనతా పార్టీకి స్పష్టమైన మెజార్టీ రావడం ఆనంద ఉత్సవాలలో నాయకులు కార్యకర్తలు జరుపుకున్నారు. రాబోయే కాలంలో బీహార్, తెలంగాణ రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి మైసో ళ్ళ నరసింహ, బచ్చు శ్రీనివాస్ గుప్తా, మైసోళ్ళ మచ్చగిరి, దయ్యాల వెంకన్న, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బుంగమట్ల మహేష్, మందాడి రంజిత్ రెడ్డి, మైసోళ్ళ చినమచ్చగిరి, కుంభం మహేష్, ఆమనగంటి శివ, కీర్తి వెంకటేశం, బుంగమట్ల పెద్ద మహేష్, సోమ శ్రవణ్, రాస శ్రీశైలం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టడానికి పూర్తి మెజార్టీ సాధించినందుకు ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

# మోత మోగిన నరేంద్ర మోడి సేన



తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 08 : డిల్లీ లో 27 సంవత్సరాలు తర్వాత బిజెపి విజయం సాధించినందుకు జనగామ నర్మెట మండల అధ్యక్షులు రంగు మురళి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సర్యాలి తీసి మండల ప్రథమ చౌరస్తాలో భాజపా కార్యకర్తలతో పాటుకులు పేల్చి మితాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి కుంభ కొనలతో ప్రజలు తీవ్రంగా విసిగిపోయారు, వారి కష్టాలు తీరాలి అంటే ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ బీజేపీ సర్కార్ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి అని వారు 50% శాతం ప్రజలు బిజెపి కి ఓట్లు వేసి గెలిపించారు, ఈ రోజు మంచి పాలన నీతివంతమైన పాలన స్వచ్ఛమైన పాలన అది కేవలం భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం అని వారు అన్నారు. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డ అనే నినాదం తో ,మొన్నటి హర్యానా,నిన్నటి మహారాష్ట్ర, నేటి డిల్లీ ఏ ఎన్నిక అయిన బీజేపీ నే, గెలుపు రానున్న రోజుల్లో కర్ణాటక,తెలంగాణ లో ఈ అక్రమ కాంగ్రెస్ కూడా భారీ పరాజయం చూడాల్సి వస్తది,కచ్చితంగా తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి రావడం ఖాయం రానున్న స్థానిక జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచుల ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారు అని వారు అన్నారు .ఈ కార్యక్రమం జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి




తొలిఅడుగు, హైదరాబాద్ : ములుగు మండలం లోని ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలని సీతక్క అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పిల్లల మనసును గెలుచుకోవాలంటే..?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** పిల్లలు తమ కోరికలను ఎప్పుడూ తల్లిదండ్రులకు స్పష్టంగా చెప్పకపోవచ్చు. తల్లిదండ్రులు పిల్లలతో పూర్తి శ్రద్ధ చూపిస్తూ వారితో సమయం గడపడం చాలా ముఖ్యం. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకుని, అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి. కొత్త విషయాలను నేర్చుకునే సమయంలో వారికి మార్గదర్శకత్వం అందించడం అవసరం. కొంతమంది పిల్లలు తమ కోరుకునే కోరికలను వ్యక్తం చేయకపోవచ్చు. కానీ తల్లిదండ్రులు దానిని అర్థం చేసుకోవడం, వాటికి అనుగుణంగా చర్య తీసుకోవడం బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. ఈ సందర్భంగా పిల్లలు తమ తల్లిదండ్రుల నుండి ఆశించే 8 విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పిల్లలు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తల్లిదండ్రులు తమను ప్రేమించాలని కోరుకుంటారు. ఉదాహరణకు తప్పు చేసినప్పుడు, స్కూల్ లో ఇబ్బంది పడుతున్నప్పుడు, విచారంగా ఉన్నప్పుడు, ఎలాంటి షరతులు లేకుండా తల్లిదండ్రులు పిల్లలను అంగీకరించాలి. తల్లిదండ్రులు ఆఫీసు పని, సాంకేతికత లేదా ఇతర రోజువారీ కార్యకలాపాలపై దృష్టి సారిస్తూ పిల్లలను పట్టించుకోకుండా ఉండే అవకాశం ఉంది. ప్రతి బిడ్డ తల్లిదండ్రులు తమతో సమయం గడపాలని కోరుకుంటారు. మొబైల్ ఫోన్ లేదా ఇతర పనుల్లో నిమగ్నం కాకుండా పిల్లలపై శ్రద్ధ ఉంచాలి. వారితో కాస్త టైమ్ స్పెండ్ చేయండి. పిల్లలు తమ తల్లిదండ్రుల నుండి ఆశించే ప్రధాన విషయం ఇదే. పిల్లలు కొత్త పనులు చేసినప్పుడు, కొత్త సవాళ్లను ఎదుర్కొన్నప్పుడు తల్లిదండ్రులు వారికి మద్దతుగా ఉంటారని వారు నమ్మాలి. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో సహాయపడుతుంది. మీ పిల్లలకు బహుమతులు ఇవ్వకుండా వారితో సమయం గడపడం అలవాటు చేసుకోండి. కలిసి పుస్తకం చదవడం, వంట చేయడం, ఆటలు ఆడడం లేదా సాధారణ సంభాషణలో పాల్గొనడం వంటివి పిల్లలను సంతోషంగా ఉంచుతాయి. పిల్లలు తమ జ్ఞాపకాలను, ఆలోచనలను పంచుకోవడానికి తరచుగా సురక్షితమైన స్థలాన్ని కోరుకుంటారు. అంటే ఏదైనా చెబితే తల్లిదండ్రులు శిక్షించరన్న భరోసాను మీరు పిల్లలకు ఇవ్వాలి. పిల్లలు తమ అభిప్రాయాలను వినాలని కోరుకుంటారు. వారిని పట్టించుకోకుండా ఉండకూడదు. అదేవిధంగా వారు చెప్పేది వినాలి. తల్లిదండ్రులు తమను అర్థం చేసుకుని.. నియమాలు విధించడమే కాకుండా వాటిని అమలు చేయాలని పిల్లలు ఆశిస్తారు. ముఖ్యంగా సవాళ్లను ఓర్పుతో ఎలా ఎదుర్కోవాలో నేర్పించాలని వారు కోరుకుంటారు. పిల్లలు ఒక నిర్దిష్ట దినచర్యను అనుసరించి పెరుగుతారు. తల్లిదండ్రులు పిల్లల విశ్వాసాన్ని దెబ్బతీసే విషయాలను ఎప్పుడూ చేయకూడదు. వారు వాగ్దానాలను నిలబెట్టుకోవాలని, భావోద్వేగ మద్దతును అందించాలని పిల్లలు భావిస్తారు.

## బంగారం లాంటి ఆరోగ్యం కోసం..

**తొలిఅడుగు, ఆరోగ్యం :** నేటి ఆధునిక జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది అధిక బరువు, ఉబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. బరువు తగ్గడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, యోగా, జిమ్, వాకింగ్ ఏది వదలకుండా ట్రై చేస్తున్నారు. కానీ, వీటన్నింటికంటే.. ముఖ్యం మంచి జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చాలామంది తినే ఆహారం పట్ల నిర్లక్ష్యం చేస్తుంటారు.. అందుకే ఎంత ప్రయత్నించినా బరువు తగ్గలేరు. కానీ, అధిక బరువును కరిగించే ఓ అద్భుతమై ఆకు కూర ఉందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అధిక బరువును తగ్గించే అద్భుతమై ఆకు కూర ఎర్ర బచ్చలి.. దీని గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. కానీ, ఎర్ర బచ్చలికూర పోషకాహారానికి అద్భుతమైన మూలం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఎర్రబచ్చలి కూర ఆకు నుండి కాండం వరకు అన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బచ్చలికూర ఆకులు, కాండం అంతా ఎర్రటి ద్రవాన్ని కలిగి ఉంటుంది. ఆఫ్రికన్ సాంప్రదాయ వైద్యంలో, ఎర్ర బచ్చలికూర గ్యాస్ట్రిక్ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. పోషకాలు సమృద్ధిగా ఉండే ఎర్ర బచ్చలికూరలో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గాలనుకునే వారు ఎర్ర పాలకూరను ఆహారంలో చేర్చుకోవాలి. బచ్చలికూరలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి కాబట్టి దీన్ని తిన్న తర్వాత ఎక్కువసేపు ఆకలి వేయదు. ఎర్ర బచ్చలికూర ఆకలిని అణిచివేసేదిగా పనిచేస్తుంది. ఎరుపు బచ్చలికూర మిమ్మల్ని ఒత్తిడి తగ్గించి గుండె జబ్బుల నుండి దూరంగా ఉంచుతుంది. ఎర్ర బచ్చలికూరలోని ప్రోటీన్ రక్తంలో ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఎర్ర బచ్చలికూరలోని ప్రోటీన్ ఒక రకమైన హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఆకలి మరియు బరువు పెరగడాన్ని నియంత్రిస్తుంది. జీర్ణక్రియ సరిగా



లేకుంటే మనం అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. జీర్ణక్రియ సరిగా లేకుంటే ఎర్ర పాలకూర తినాలి. ఎర్ర బచ్చలికూరలో వివిధ రకాల విటమిన్లు ఉంటాయి. ఎర్ర బచ్చలికూరలోని ప్రోటీన్ రక్తంలో ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఎర్ర బచ్చలికూరలోని ప్రోటీన్ ఒక రకమైన హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఆకలి మరియు బరువు పెరగడాన్ని నియంత్రిస్తుంది. జీర్ణక్రియ సరిగా లేకుంటే మనం అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. జీర్ణక్రియ సరిగా లేకుంటే ఎర్ర పాలకూర తినాలి. ఎర్ర బచ్చలికూరలో వివిధ రకాల విటమిన్లు ఉంటాయి. ఎర్రబచ్చలి కూరలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి సహాయపడుతుంది. పెద్దప్రేగును శుభ్రపరచడం ద్వారా, ఫైబర్ మీ ప్రేగు కదలికల ప్రక్రియను సులభతరం చేస్తుంది. పేగు ఆరోగ్యం మరియు జీర్ణక్రియ రెండూ మెరుగవుతాయి కాబట్టి, మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.

## గుమ్మడి గింజలతో అద్భుత ప్రయోజనాలు..!

**తొలిఅడుగు, ఆరోగ్యం :** గుమ్మడి గింజలు చిన్నగా కనిపిస్తాయి కానీ చాలా పోషకాలు ఉంటాయి. మన ఆరోగ్యానికి చాలా ఉపయోగపడతాయి. పాత కాలం నుండి ఇప్పటి వరకు వీటిని తింటూనే ఉన్నారు. ఇవి నిజంగా సూపర్ ఫుడ్ లాంటివి. గుమ్మడి గింజలు పోషకాలతో నిండిన చిన్న విత్తనాలు. వీటిలో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. గుమ్మడి గింజలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తాయి. గుమ్మడి గింజల్లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శక్తిని పెంచడమే కాకుండా కండరాల మరమ్మత్తుకు సహాయపడతాయి. గుమ్మడి గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది నిద్రను ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లకు గుమ్మడికాయ గింజలు మంచివి. గుమ్మడికాయ గింజలు విటమిన్ కె, విటమిన్ ఇ వంటి పోషకాలతో పాటు ఆరోగ్యకరమైన విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. గుమ్మడి గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుమ్మడి గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నివారణకు కూడా ఉపయోగపడుతుంది. గుమ్మడి గింజల్లో కేలరీలు ఎక్కువ ఉండడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటిని మితంగా తీసుకోవాలి. గుమ్మడి గింజలు 5 గ్రాముల మించి తినకూడదు. వాటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గుమ్మడికాయ గింజలను పచ్చిగా, ఎండబెట్టి, పొడిచేసి వాటిని సలాడ్లో కలిపి తీసుకోవచ్చు. వీటిని వేయించి కూడా తినవచ్చు. ఇకపై గుమ్మడికాయ చెక్కుతున్నప్పుడు లేదా ఏదైనా తినాలనిపించినప్పుడు ఈ గింజల్ని పడేయకండి. వీటిని తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని ఎలా తిన్నా మనకు ఉపయోగమే. గుమ్మడి గింజలు చిన్నవి అయినా మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. గుమ్మడి గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి.

## ఉల్లితో ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఉల్లిపాయను వంటల్లోనే కాకుండా ఎన్నో ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఆరోగ్య పరంగా, అందాన్ని మెరుగుపరచడంలో, నిత్యజీవిత సమస్యల్ని పరిష్కరించడంలో ఉల్లిపాయకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది రుచిని మాత్రమే కాకుండా శరీరానికి ఎంతో మేలు చేసే పోషకాలను అందిస్తుంది. దగ్గు, జలుబు నుంచి జుట్టు సంరక్షణ వరకూ ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. వంట చేసేటప్పుడు కొన్ని సార్లు ఆహారం మాడిపోవడం వల్ల దుర్వాసన వస్తుంది. దీన్ని తొలగించేందుకు చిన్న చిట్కా ఉంది. ఉల్లిపాయ ముక్కలను స్టవ్ దగ్గర ఉంచితే అవి మాడిన వాసనను గ్రహించి ఇంట్లో హాస్పిటాలిటీ వాతావరణాన్ని తీసుకువస్తాయి. చాలా మంది ముఖంపై మొటిమలతో ఇబ్బందిపడతారు. ఈ సమస్యను తగ్గించేందుకు ఉల్లిపాయ సహాయపడుతుంది. ఉల్లిపాయ ముక్కను మొటిమ ఉన్న ప్రదేశంలో నెమ్మదిగా రుద్దాలి లేదా రాత్రంతా ఉంచి ఉదయాన్నే కడిగేయాలి. ఇందులోని సల్ఫర్ కణజాలాన్ని శుభ్రపరిచి, మొటిమల్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే ఉల్లిపాయ రసాన్ని లేదా ఉల్లిపాయ నూనెను జుట్టుకు అప్లై చేయండి. ఇందులోని సల్ఫర్ జుట్టు కుదుళ్లను బలంగా మార్చి పెరుగుదలను మెరుగుపరుస్తుంది. మనలో చాలా మందికి దగ్గు, జలుబు సమస్యలు ఎక్కువగా వస్తాయి. మందులు వాడినా సరైన ఫలితం కనిపించకపోతే ఉల్లిపాయను ట్రై చేయవచ్చు. ఒక ఉల్లిపాయను ముక్కలుగా కట్ చేసి మంచం దగ్గర ఉంచితే నిద్రలో శ్వాస తీసుకునే సమయంలో ఉల్లిపాయ వాసన సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. గొంతు నొప్పి ఉంటే ఉల్లిపాయ రసాన్ని తేనెతో కలిపి తీసుకుంటే తక్షణ ఉపశమనం లభిస్తుంది. కొత్తగా ఇంటికి రంగు వేయించిన తర్వాత కొన్ని రోజులు దాని వాసన అసహనంగా ఉంటుంది. దీన్ని తొలగించేందుకు నాలుగు ఉల్లిపాయలను ముక్కలుగా కోసి గదిలో ఉంచితే వాసన తగ్గిపోతుంది. కారు గ్లాస్‌పై మంచు పేరుకుపోయి డ్రైవింగ్ కష్టంగా మారుతుంది. దీని కోసం రాత్రిపూట ఉల్లిపాయ ముక్కలను కారు విండోపై రుద్దితే మంచు పేరుకోకుండా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఎన్నాళ్ళో వేచిన ఉదయం



తొలిఅడుగు, సినిమా: ఎన్నాళ్ళో వేచిన ఉదయం అనే పాట ఇప్పుడు నాగచైతన్యకు బాగా సరిపోతుంది. ఎందుకంటే గత కొన్ని సినిమాలు కనీస టాక్ తెచ్చుకోలేక యుఎస్ ప్రీమియర్ల నుంచే డిజాస్టర్ అనిపించుకోవడం అభిమానులను తీవ్ర కలవరానికి గురి చేసింది. థాంక్ యు, కస్టడీ మొదటి రోజు సాయంత్రానికే చేతులెత్తేసిన వైనం అంత సులభంగా మర్చిపోయేది కాదు. అతిథి పాత్ర చేసిన బాలీవుడ్ మూవీ లాల్ సింగ్ చద్దా సైతం దారుణమైన ఫలితాన్ని అందుకుంది. వెబ్ సిరీస్ దూతకు మంచి పేరే వచ్చినప్పటికీ దాని రీచ్ తక్కువ కాబట్టి థియేట్రికల్ గా బలంగా ఋజువు చేసుకోవాలనే కసి చైతులో కొన్ని నెలలుగా రగులుతోంది. ఈ ఎదురు చూపులకు తండేల్ తెరవేసినట్టే. ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే టాక్ కాదు కానీ బాగుంది, నిరాశపరచలేదనే కామెంట్స్ పబ్లిక్ తో పాటు రివ్యూలలోనూ కనిపించాయి. ఆ ఆనందం చైతు మొహంలో స్పష్టమవుతోంది. నిన్న సాయంత్రం జరిగిన సక్సెస్ ప్రెస్ మీట్ లో ఆ భావోద్వేగాన్ని మీడియా ప్రతినిధులు గమనించారు. హిట్ మాట విని చాలా కాలమయ్యిందని తనే స్వయంగా ఒప్పుకోవడం చూస్తే ఇంత కాలం ఎంత బాధపడ్డాడో అర్థమవుతోంది. సాయిపల్లవి లాంటి డామినేటింగ్ ఆర్టిస్ట్ ఉన్నప్పటికీ ఆమె కన్నా ఎక్కువ తన పెర్ఫార్మన్స్ గురించి మాట్లాడుకోవడం చైతు సాధించిన మరో బెంచ్ మార్కని చెప్పొచ్చు. సో అక్కినేని అభిమానులకిది హ్యాపీ మూమెంట్. తండేల్ నెంబర్లు ఎలా ఉంటాయని ఊహించడం ఇప్పుడు తొందరపాటే అవుతుంది కానీ ప్రమోషన్లు ఆపకుండా జనాలకు సినిమాను మరింత చేరువగా చేసే బాధ్యతను చైతు టీమ్ తీసుకోబోతోంది. అల్లు అరవింద్ దీని కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారట.


# బ్యాడ్ అంటూనే భేష్షుగా చూస్తున్నారు





తొలిఅడుగు, సినిమా:: మేము పాత చింతకాయ పచ్చడి సినిమా తీస్తున్నాం అని పబ్లిసిటీ చేయాలంటే నిర్మాతకు బోలెడు ధైర్యం కావాలి. అందులోనూ ఒక ఫేడ్ అవుట్ హీరో మీద భారీ బడ్జెట్ పెట్టినప్పుడు. కానీ బాలీవూడ్ మూవీ 'బ్యాడ్ ఆస్ రవికుమార్' విషయంలో ప్రొడ్యూసర్లు ఈ రిస్కు తీసుకున్నారు. ఏదైతే ట్రోలింగ్ కు గురవుతుందని అందరూ భావించారో అదే ఇప్పుడు వరంగా మారింది. నిన్న రిలీజైన ఈ క్రిన్జ్ ఎంటర్ టైనర్ కు సుమారు అయిదు నుంచి పది కోట్ల మధ్యలో వసూళ్లు వచ్చాయని ట్రేడ్ టాక్. అమీర్ ఖాన్ సెలబ్రిటీలందరినీ తీసుకొచ్చి మరీ ప్రోమోట్ చేసిన తన కొడుకు సినిమా లవ్ యాపాకు ఇందులో సగం కూడా రాలేదు. అలాని బ్యాడ్ ఆస్ రవికుమార్ బాగుందని కాదు. నిజంగానే టైటిల్ కు తగ్గట్టు రొట్ట రొటీన్ గా ఉంది. భరించలేని యాక్షన్, మితిమీరిన ఎలివేషన్, బాబోయ్ అనిపించే ఫైట్లు, హద్దులు దాటిన డైలాగులు ఒకటా రెండా సర్వ అవలక్షణాలు ఈ సినిమాలో ఉన్నాయి. అయితేనేం ఒక్కోసారి శుచీ శుభ్రత లేని రోడ్డు సైడ్ బిర్యానీ కోసం జనాలు ఎగబడినట్టు ఈ చిత్రానికి వర్కౌట్ అయ్యేలా ఉంది. హిమేష్ రేషమియా చాలా కాలంగా ఫామ్ లో లేడు. హీరోగా సంగీత దర్శకుడిగా తన ఉనికికి ప్రేక్షకులు దాదాపు మర్చిపోయారు. అలాంటి టైంలో ఈ బ్యాడ్ యాస్ రవికుమార్ తో వచ్చి ఊహించని సర్ప్రైజ్ ఇచ్చాడు. ఇందులో ప్రభుదేవా ఓ కీలక పాత్ర పోషించడం విశేషం. బడ్జెట్ లెక్క లేనట్టుగా ఖర్చు పెట్టారు. దేశవిదేశాల్లో షూట్ చేశారు. ఖరీదైన లొకేషన్లు ఎన్నో ఉన్నాయి. హిమేష్ స్వీయ నిర్మాణం కావడంతో బోలెడంత క్రియేటివ్ లిబర్టీ తీసుకున్నాడు.

# ఏమిటో నితిన్ ధైర్యం?

తొలిఅడుగు, సినిమా: అంతా అనుకున్నట్లు జరిగితే నితిన్ కొత్త చిత్రం రాబిన్ హుడ్ ఎప్పుడో రిలీజైపోయి ఉండాలి క్రిస్మస్‌కు అనుకున్న ఆ చిత్రం కొన్ని కారణాలతో వాయిదా పడింది. ఒక దశలో సంక్రాంతి రిలీజ్ అన్నారు కానీ.. అలాంటిదేమీ జరగలేదు. వేసవి సీజన్‌ను ఆరంభిస్తూ మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు చివరగా కొన్ని వారాల కిందటే ప్రకటించారు. కానీ అదే రోజుకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూవీ హరిహర వీరమల్లు షెడ్యూల్ అయి ఉండడంతో అయోమయం తప్పలేదు. పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్.. తన ఆరాధ్య కథానాయకుడి సినిమాకు పోటీగా తన చిత్రాన్ని రిలీజ్ చేస్తాడని ఎవ్వరూ భావించడం లేదు. దీన్ని బట్టి పవన్ సినిమా మార్చి 28న రాదని ఫిక్సయిపోయారు అందరూ. కానీ గత కొన్ని రోజులుగా హరిహర వీరమల్లు అప్‌డేట్స్‌తో ఊరిస్తోంది. ఇటీవలే నిర్మాత ఏఎం రత్నం సైతం తమ చిత్రాన్ని మార్చి 28నే రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. హరిహర వీరమల్లు షూట్ గురించి కూడా ఇటీవలే అప్‌డేట్ బయటికి వచ్చింది. పవన్ మీద వారం రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలుందని.. ఆ షెడ్యూల్ కోసం పవన్ కాల్ షీట్స్ కూడా ఇచ్చాడని వార్తలు వచ్చాయి. దీంతో హరిహర వీరమల్లు మార్చి 28కి వస్తుందని పవన్ ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయి ఉన్నారు. అదే నిజమైతే నితిన్ సినిమా ఆటోమేటిగ్గా రేసు నుంచి తప్పుకుంటుందని భావిస్తున్నారు. కానీ రాబిన్ హుడ్ రిలీజ్ విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ వాళ్లు తగ్గట్లేదు. తాజాగా 50 రోజుల రిలీజ్ కౌంట్ డౌన్‌తో ఒక పోస్టర్ వదిలారు. సినిమా థియేటర్లలో ఈ సినిమా టీజర్‌ను ప్రదర్శిస్తూ ప్రమోషన్ల సందడి కూడా ఆరంభించారు. మరి పవన్ సినిమా వస్తుందని తెలిసే నితిన్ పోటీకి సై అంటున్నాడా.. లేక పవన్ సినిమా మార్చి 28 రాదన్న ధీమానా అన్నది అర్థం కావడం లేదు. నితిన్‌తో పాటు మైత్రీ అధినేతలు కూడా పవన్‌కు అత్యంత సన్నిహితులే.



# అసలేం మారలేదు గురూ..



తొలిఅడుగు, సినిమా : ఫస్ట్ మూవీతోనే టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా పాపులర్ అయ్యింది. అందం, అభినయంతో ఆకట్టుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత మాత్రం అంతగా ఆఫర్స్ అందుకోలేదు. కొద్ది రోజులకే ఇండస్ట్రీకి దూరమయ్యింది. ఆమె మరెవరో కాదు.. నికీషా పటేల్. అసలు ఈ పేరు తెలుగు జనాలకు పరిచయం లేదు. కానీ ఆమె నటించిన సినిమా పేరు చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలకు తెలుగు రాష్ట్రాల్లో ఏ స్థాయిలో క్రేజ్ ఉంటుందో చెప్పక్కర్లేదు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో మెప్పించారు. అందులో కొమరం పులి ఒకటి. డైరెక్టర్ ఎస్జే సూర్య దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కమర్షియల్ హిట్ కాలేదు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. 2010లో రిలీజ్ అయిన ఈ సినిమాలోని సాంగ్స్ మాత్రం సూపర్ హిట్ అయ్యాయి. ఏఆర్ రెహమాన్ అందించిన మ్యూజిక్ శ్రోతలను కట్టిపడేసింది. అయితే ఇందులో పవన్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించారు. అలాగే ఈ సినిమాలో పవన్ సరసన కథానాయికగా నికీషా పటేల్ నటించింది. తెలుగులో ఫస్ట్ సినిమా అయినప్పటికీ.. అందం, యాక్టింగ్ తో పాపులర్ అయ్యింది నికీషా. ఈ సినిమాలో గ్లామర్ లుక్స్ తో మెస్మరైజ్ చేసింది. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా హిట్ కాకపోవడంతో నికీషాకు తెలుగులో ఆఫర్స్ రాలేదు. కొమరం పులి తర్వాత కొన్ని సినిమాల్లో నటించింది నికీషా. ఆ తర్వాత ఉన్నట్లుండి సినిమాలకు దూరమయ్యింది.


# కోడలంటే ఇలా ఉండాలి!

తొలిఅడుగు, సినిమా ప్రముఖ నటి ప్రియాంక చోప్రా బాలీవుడ్‌కే పరిమితం కాలేదు. ఇప్పుడు హాలీవుడ్‌లో కూడా ఈ ముద్దుగుమ్మ పేరు మార్మోగిపోతోంది. భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆమెకు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం తన భర్త నిక్ జొనాస్ తో కలిసి అమెరికాలోనే ఉంటోంది ప్రియాంక. గతంలో లాగా బాలీవుడ్ లోనూ ఎక్కువగా సినిమాలు చేయడం లేదు. అయితే తరచూ భారత్ కు వస్తుంటుందీ అందాల తార. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో తన బంధువులతో కలిసి వేడుక చేసుకుంటుంది. కాగా ప్రియాంక ప్రస్తుతం తన సోదరుడు సిద్ధార్ పెళ్లి పనుల్లో బిజీగా ఉంటోంది. ఈ వేడుక కోసం గత కొన్ని నెలలుగా భారత్ లోనే ఉంటోందీ గ్లోబల్ బ్యూటీ. ఈ క్రమంలో ప్రియాంక ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. కాగా ప్రియాంక హాలీవుడ్‌లో పనిచేస్తున్నప్పటికీ, ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్నప్పటికీ భారతీయ సంప్రదాయాలకు బాగా ప్రాధాన్యమిస్తుంది. తాజాగా ఆమె సిద్ధార్థ్ చోప్రా ప్రీ-వెడ్డింగ్ వేడుకకు అద్భుతమైన స్ట్రాప్‌లెస్ గౌను ధరించి వచ్చింది. ఈ వేడుకలో ప్రియాంక అత్తమామలు కూడా ఆమెతో కనిపించారు. ఫొటోలకు పోజులిచ్చేటప్పుడు కూడా ప్రియాంక తన అత్తమామలను మర్చిపోలేదు. వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి ఫోటోలు దిగింది. అదే సమయంలో ప్రియాంక తన అత్తగారి కోసం చేసిన ఒక పని అందరి మన్ననలు అందుకుంటోంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. దీనిని చూసిన అభిమానులు, నెటిజన్లు ప్రియాంకను ప్రశంసలతో ముంచెత్తారు.



# మరో తెలుగు సినిమాలో బిగ్ బి

తొలిఅడుగు, సినిమా : అమితాబ్ బచ్చన్.. ఈ పేరుకు ప్రత్యేకంగా పరిచయాలు అవసరమా చెప్పండి..? ఆయన పేరే ఓ బ్రాండ్..! కొన్నేళ్ళ కింది వరకు కేవలం హిందీలోనే నటించిన అమితాబ్ జీ.. ఇప్పుడు అన్ని భాషల్లోనూ ఓకే అంటున్నారు. మరీ ముఖ్యంగా తెలుగుపై ఒకింత ఎక్కువ ప్రేమనే చూపిస్తున్నారు. పైగా బిగ్ బి ఉన్న సినిమాలు బాగా ఆడుతున్నాయి కూడా. మనం సినిమాలో కొన్ని సెకన్లు కనిపించిన బిగ్ బి.. సైరాలో మాత్రం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గురువు గోసై వెంకన్నగా నటించి మెప్పించారు. ఇక నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 2024 బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కల్కిలో అశ్వద్ధామగా అదరగొట్టారీయన. ఇందులో బిగ్ బి నటనకి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. అశ్వద్ధామ అంటే ఆయనే గుర్తువచ్చేలా పెర్ఫార్మెన్స్ చేసారు. 2024లో జరిగిన ఏఎన్నార్ అవార్డుల వేడుకలో నేనూ తెలుగు నటుడినే.. నన్ను కూడా గుర్తు పెట్టుకోండి అంటూ ఆయన చేసిన కామెంట్స్ దేశవ్యాప్తంగా ట్రెండ్ అయ్యాయి. బిగ్ బి చెప్పినట్లుగా.. ఆయనలోని నటుడిని మన దర్శకులే ఎక్కువగా వాడుకుంటున్నారు.. గౌరవిస్తున్నారు కూడా. తాజాగా విజయ్ దేవరకొండ, రాహుల్ సంక్రీత్యన్ సినిమాలో కీలక పాత్ర కోసం అమితాబ్ పేరు వినిపిస్తుంది. 1850ల నాటి కథ ఇది.. ఇందులో బిగ్ బి కోసం డిఫరెంట్ క్యారెక్టర్ రాహుల్ డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి మెల్లమెల్లగా మన వాడైపోతున్నారు బాలీవుడ్ మెగాస్టార్.



# సిసిఎల్ ప్రారంభం




తొలిఅడుగు, : గ్రాండ్‌గా ప్రారంభం కానుంది. 11వ సీజన్‌కు సంబంధించి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టాలీవుడ్, కోలీవుడ్, శాండిల్ వుడ్ , మాలీ వుడ్ , బాలీవుడ్ సినీ తారలు క్రికెట్ మైదానంలో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. మొత్తం 8 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ మార్చి 2వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ రోజు తొలి రోజు మ్యాచ్‌లలో మధ్యాహ్నం 2 గంటలకు చెన్నై రైనోస్ జం బెంగాల్ టైగర్స్ మధ్య తొలి పోరు జరుగనుంది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు తెలుగు వారియర్స్ జం కర్ణాటక బెంగళూరు వేదికగా జరుగనున్నాయి. క్రికెట్‌తో పాటు సినిమాటిక్ గ్లామర్ మేళవింపుతో ఈ టోర్నీ అభిమానులకు వినోదాన్ని అందించనుంది. ఈ సీజన్‌లోనూ తెలుగు వారియర్స్ విజేతగా నిలుస్తుందా? లేక మరే ఇతర జట్టు టైటిల్‌ను గెలుచుకుంటుందా? అనే ఉత్కంఠ నెలకొంది. గత సీజన్‌ల్లో మంచి ప్రదర్శన కనబరిచిన జట్లు ఈసారి మరింత స్ట్రాంగ్‌గా ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ టోర్నీలో నటీనటులు తమ క్రికెట్ స్కిల్స్ ప్రదర్శిస్తూ అభిమానులను అలరించనున్నారు. తెలుగు ప్రేక్షకులకు మరింత ఆసక్తి కలిగించేలా నాలుగు మ్యాచ్‌లు జరగనున్నాయి. వీటి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. క్రికెట్ ప్రేమికుల కోసం సినీ తారల మ్యాచ్‌లు మరింత ఉత్సాహభరితంగా మారనుండటంతో వీక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కేవలం క్రీడానికే కాకుండా సినీ పరిశ్రమల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పేందుకు సహాయపడుతోంది. టికెట్లు ఇప్పటికే హాట్‌కేక్‌లా అమ్ముడవుతున్నాయి. మరి, ఈ సీజన్‌లో ఏ జట్టు ఛాంపియన్‌గా నిలుస్తుందో చూడాలి!

# బీసీసీఐ మరో కీలక సమావేశం..

తొలిఅడుగు, : రెండు నెలల వ్యవధిలో బీసీసీఐ రెండో ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. మార్చి 1న జరిగే ఈ సమావేశంలో కొత్త సంయుక్త కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. దాదాపు నెల రోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. గత నెలలో జై షా స్థానంలో దేవ్‌జిత్ సైకియా బీసీసీఐ కొత్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఈ పోస్టు ఖాళీగా ఉంది. భారత క్రికెట్ బోర్డు రాజ్యాంగం ప్రకారం.. ఏదైనా సందర్భంలో పోస్టు ఖాళీ అయితే దానిని 45 రోజుల్లోగా భర్తీ చేయాల్సి ఉంటుంది. ఖాళీగా ఉన్న జాయింట్ సెక్రటరీ పోస్టుల భర్తీకి బీసీసీఐ మార్చి 1న ప్రత్యేక సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కొత్త సెక్రటరీ దేవ్‌జిత్ ఫిబ్రవరి 6న %ూ+వీ%కి సంబంధించి అన్ని రాష్ట్ర సంఘాలకు నోటీసు పంపారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరగనుందని సమాచారం. నిబంధనల ప్రకారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసేందుకు 21 రోజుల ముందుగానే అన్ని రాష్ట్ర సంఘాలు నోటీసులివ్వాలి. గత %ూ+వీ%లో జరిగిన ఎన్నికలలో దేవ్‌జిత్ సైకియా బోర్డ్ కొత్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోశాధికారి బాధ్యతను ప్రభతేజ్ సింగ్ భాటియాకు అప్పగించారు. ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీసీసీఐ కొత్త జాయింట్ సెక్రటరీ రేసులో చాలా మంది పేర్లు ఉన్నాయి. ఈ జాబితాలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అభిషేక్ దాల్మియా పేరు ముందంజలో ఉంది. అదే సమయంలో ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ రోహన్ జైట్లీ పేరును కూడా పరిశీలించవచ్చు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌తో సంబంధం ఉన్న సంజయ్ నాయక్ కూడా రేసులో ఉన్నారు. సెక్రటరీ, ట్రెజరర్ మాదిరిగానే జాయింట్ సెక్రటరీని ఎంపిక చేసేందుకు ఎలాంటి ఎన్నికలు జరగవని భావిస్తున్నారు.

# ఆర్సీబీకి జోష్ హేజిల్‌వుడ్ రూపంలో సమస్యలు

తొలిఅడుగు, : ఐపీఎల్ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుంది. ఇంగ్లాండ్ సిరీస్ తర్వాత ఛాంపియన్ ట్రోఫీ మొదలవుతుంది. ఈ టోర్నీ ముగిసిన వెంటనే ఐపీఎల్ ప్రారంభమవుతుంది. ఇందుకోసం ఫ్రాంఛైజీలు జట్లను సిద్ధం చేస్తున్నాయి. అంతర్జాతీయ టోర్నీలలో ఆటగాళ్ల ప్రదర్శనపై కూడా జట్ల ఓనర్లు ఓ కన్నేసి ఉంచారు. కొందరు రాణిస్తుండగా మరికొందరు బ్యాడ్ ఫామ్ తో టెన్షన్ పెడుతున్నారు. మరోవైపు ఆటగాళ్ల గాయాల బెడద పట్టుకుంది. 17 సీజన్లు గడిచినా.. ఒక్క టైటిల్ నోచుకోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతి సీజన్లో హాట్ ఫేవరెట్ గానే బరిలోకి దిగుతుంది. గడిచిన సీజన్లో అద్భుతంగా రాణించి టైటిల్ వేటలో పోటీ పడింది. కానీ అదృష్టం కలిసి రాక చివర్లో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ జట్టుకు తలనొప్పిగా మారాడు. మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ ని 12.50 కోట్లకు కొనుగోలు చేసింది. దీనికి ముందు కూడా అతను ఐపీఎల్‌లో ఆర్‌సిబి తరపున ఆడాడు. కానీ వచ్చే సీజన్లో హాజిల్‌వుడ్ ఆడటం కష్టంగానే కనిపిస్తుంది. ఇదే జరిగితే ఆర్సీబీ దెబ్బ ఎదురుదెబ్బ తగిలినట్లే అవుతుంది. ఇటీవల జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా జోష్ హేజిల్‌వుడ్ గాయపడ్డాడు. హాజెల్‌వుడ్ ఇంకా ఫిట్‌గా లేదు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ నుండి కూడా నిష్క్రమించే అవకాశం ఉంది. జోష్ హాజిల్‌వుడ్ 2020 నుండి 2023 వరకు ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా గాయపడ్డాడు. అతను కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుండి వైదొలగొచన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కమ్మిన్స్ కాలి గాయంతో బాధపడుతున్నాడని, దీంతో ఐసిసి టోర్నమెంట్‌లో ఆడే అవకాశం లేదని ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ ధ్రువీకరించారు. ఇదే జరిగితే ఆస్ట్రేలియాపై భారీ ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది.

# ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా



తొలిఅడుగు, : శ్రీలంకతో జరుగుతున్న రెండో, చివరి టెస్టులో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ లో 257 పరుగులకు ఆలౌటైంది. దినేశ్ చండీమల్ (74), వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 85 (నాటౌట్) జట్టుకు అండగా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిఛెల్ స్టార్క్, కునెమన్, లియాన్ మూడేసి వికెట్లను పడగొట్టారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ చేపట్టిన ఆస్ట్రేలియా శుక్రవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (21), వన్‌డౌన్‌లో వచ్చిన మార్నస్ లబుషేన్ (4) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేక పోయారు. మరోవైపు ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా 36 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. దీంతో ఆస్ట్రేలియా 91 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను మెరుగు పరిచే బాధ్యతను కెప్టెన్ స్టీవ్ స్మిత్, వికెట్ కీపర్ అలెక్స్ కారే తమపై వేసుకున్నారు. ఇద్దరు లంక బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ఈ జోడీని విడగొట్టేందుకు లంక బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. స్మిత్ రక్షణాత్మకంగా బ్యాటింగ్ చేశాడు. కారే దూకుడును ప్రదర్శించాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన స్మిత్ 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 120 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. ఇక ధాటిగా ఆడిన కారే 156 బంతుల్లో 13 ఫోర్లు, రెండు సిక్సర్లతో అజేయంగా 139 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌లో ఇప్పటికే 73 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించింది.

# టీమిండియా వన్డే టీ20 జట్లకు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా?



తొలిఅడుగు,, : భారత వన్డే, టెస్టు జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ప్రస్తుతం ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్, ఆ తర్వాత రంజీ ట్రోఫీ, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలోనూ విఫలమయ్యాడు. నాగ్‌పూర్ వన్డేలో రోహిత్ 2 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ రాణించలేకపోతే రోహిత్ నుంచి కెప్టెన్సీని తప్పించి హార్దిక్ పాండ్యాకు అప్పగించవచ్చని ఇప్పుడు ఓ కొత్త నివేదిక వెల్లడించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా రాణించలేకపోతే, హార్దిక్ కొత్త కెప్టెన్‌గా మారవచ్చని దైనిక్ భాస్కర్‌లో ఓ నివేదిక వచ్చింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ హార్దిక్ పాండ్యాను ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా చేయాలని కోరుకున్నారని, అయితే రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్‌లు శుభమాన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేయాలని కోరినట్లు వార్తలు వచ్చాయి. ఇంతలో సూర్యకుమార్ యాదవ్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే టీ20 జట్టు కమాండ్‌ను కూడా హార్దిక్‌కు అప్పగించే అవకాశం ఉందని నివేదికలో పేర్కొన్నారు.హార్దిక్‌కు అన్యాయం జరిగిందని బీసీసీఐ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ లోపల చాలా మంది నమ్ముతున్నారు. ఫిట్‌నెస్ సంబంధిత సమస్యల కారణంగా అతను కెప్టెన్సీని కోల్పోవలసి వచ్చింది. కానీ అతని వ్యక్తిగత ఫామ్ అద్భుతంగా ఉంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ గురించి చెప్పాలంటే.. అతను ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టీ20 ఇన్నింగ్స్‌లలో 28 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇలాంటి పరిస్థితుల్లో సూర్య నుంచి కెప్టెన్సీని తీసుకుని హార్దిక్‌కు అప్పగించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో మ్యాచ్ ఫిబ్రవరి 9న కటక్‌లో, మూడో మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరగనుంది. ఇకపోతే ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ తర్వాత భారత్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొననుంది. ఈ ట్రోఫీలో భారత్ విజయం సాధిస్తే రోహిత్ శర్మ భవిష్యత్తుకు ఏ ఢోకా ఉండదు. ఒకవేళ మొదట్లోనే టీమిండియా ఇంటి బాట పడితే జట్టులో అనేక మార్పులు చేసుకోనున్నాయి. అందులో ముఖ్యంగా వన్డే జట్టు కెప్టెన్సీ పాండ్యా చేతుల్లోకి వెళ్లడం.